# భారతీయ సంప్రదాయము

మాస్టర్ కె. పార్వతీకుమార్

ధనిష్ఠ

ప్రథమ ముద్రణ : 2005

ప్రతులు : 1,000

అన్ని హక్కులు గ్రంథకర్తవి.

వెల : రూ॥ **10-00**

ప్రాప్తిస్థానము :

జగద్గురు మందిరము

(ది వరల్డ్ టీచర్ టెంపుల్)

'రాధామాధవమ్', 14-38-2, ముప్పిడి కోలనీ,

విశాఖపట్నం - 530 002.

ముద్రణ :

ఎక్సేలియన్ ప్రింటింగ్ స్కూల్

విశాఖపట్నం - 530 016.

☏ 2747320, 2751329.

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్యసంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవన వైభవమునకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్య ప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పుచేసి వ్యాప్తి చేయుటకు 'ధనిష్ఠ' 1992లో జనించినది.

"ధనిష్ఠ" డా॥ కంభంపాటి పార్వతీకుమార్ గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తకముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందించునట్టి యజ్ఞార్థ కర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యానమందిరమును, సద్గోష్ఠికై వలసిన ప్రశాంత వాతావరణమును - "జగద్గురు మందిరము" గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

*సంకలనకర్త : డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్*

**మా**తృదేశము మొదలుగా ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు ఐరోపా ఖండములలోగల ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు ప్రచోదనము కలిగించుచూ, భక్తి, జ్ఞానము, వైరాగ్యము, యోగాభ్యాసము యిత్యాది విషయములలో బోధనలు గావించుచూ, పరమగురువుల మార్గానుయాయులకు వెలుగు దారి చూపించుచున్న సత్సాధనా సంపత్తిగల నవయుగ యోగ మార్గదర్శి డాక్టర్ కె. పార్వతీకుమార్‌గారు. వారి బోధనలు లెక్కకు మించి యున్ననూ, పలురకములైన విషయ, విజ్ఞానబోధనలుగా తెలియవచ్చును. అవి బోధనలుగానే కాకుండా నిత్యజీవితమున అనుసరణీయమై, ఆచరణ యోగ్యమై, ఆచరించువారికి సత్యదర్శనమున సత్వర ఫలితముల నందించుచున్నవని తెలుపుట అతిశయోక్తి కానేరదు.

సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగములలో వారి నిరంతర సేవలను గుర్తించి, గౌరవించి,

ఆంధ్ర విశ్వకళా పరిషత్ "డాక్టర్ ఆఫ్ లెటర్స్" పట్టా నందించి, ఆదర్శవంతమైన వారి సేవలను కొనియాడినది.

ఆర్థిక, సాంఘిక, సేవారంగములలో - మానవాళి మనుగడలో సుఖము, శాంతి పరిమళింపజేయు సూత్రముగా ఆధ్యాత్మికత అలరారినప్పుడే, దానికి సాఫల్యత, సార్థకత ఉండునని, "మానవ సేవయే మాధవసేవ" అను మాటకు సరియైన అర్థము యిదేనని శ్రీ కుమార్‌గారు తమ ప్రవర్తన ద్వారా తెలియపరచుచున్నారు.

శ్రీ పార్వతీకుమార్ బాధ్యతగల గృహస్థు, పేరున్న ఆర్థిక సలహాదారు, విజ్ఞానమును వికసింపజేయు గురువు, శారీరక-మానసిక రుగ్మతలను తొలగింపజేయు వైద్యులు, అనేక గ్రంథముల సంకలనకర్త, నిగర్వి, నిర్మల హృదయులు.

జ్ఞానము ఏ ఒక్కరికి చెందినది కాదనియు, జ్ఞానులు సైతము అందరునూ జ్ఞానమునకే చెందిన వార నియూ, జ్ఞానమే సరియగు వాహికల నెన్నుకొని తనను తాను

ప్రకటించుకొనుచుండు ననియూ, అందుచే నిజముగా ఎవ్వరూ గ్రంథకర్తలు కాజాలరనియూ, సంకలన కర్తలే ననియు శ్రీ కుమార్‌గారి దృఢవిశ్వాసము. విశేష పరిజ్ఞానము గల ప్రతిభావంతు లైనప్పటికి సౌశీల్యముతో సామాన్యుల మిత్రత్వము నభిలషించు సమవర్తి.

శ్రీ పార్వతీకుమార్‌గారి ఆధ్వర్యమున ఎన్నియో ధార్మిక సంస్థలు దేశవిదేశములలో పరహితసేవ గావించు చున్నవి. "పరహితము పరమధర్మ" మను ఆర్యోక్తి వారి జీవితమును నడిపించు చున్నది. భగవద్ధ్యానము, స్వాధ్యాయము, పరహితములకు త్రిధాబద్ధులుగా ఎందరో ఆస్తికులకు వారు ప్రపంచమున ప్రచోదనము గావించు చున్నారు. పరమగురు పరంపర వారి కాదర్శము.

**- ధనిష్ఠ**

# ముందుమాట

**భా**రతీయ సంస్కృతి, సంప్రదాయము శాంతియుత సహజీవనానికి, దివ్యానుసంధా నానికి ఉపయుక్తమైనది. భారతీయులు మొదటి నుండి దైవాన్ని వివిధ రీతులలో ఆరాధించి తరించారు. దైవాన్ని ఎలా ఆరాధించినా దానికి ప్రాతిపదిక సంఘమందు శాంతియుత సహ జీవనము. దైనందిన జీవితంలో కొన్ని నియమా లను అనుసరిస్తే అట్టి జీవనము సాధ్య మౌతుంది. అటువంటి నియమాలు కొన్ని సూచనప్రాయంగా మాస్టర్ పార్వతీకుమార్‌గారు 'నావాణి' ద్వారా అందించారు. స్ఫూర్తి చెందిన పాఠకులు దీనిని ఒక చిన్న పుస్తకంగా ముద్రణ

కోరినారు. వారి సంకల్పం సోదరులు డా॥ టి.వి.వి.యస్. రావు గారి ద్వారా ఈ చిన్న పుస్తకంగా రూపు దిద్దుకుంది.

పిల్లలకు సంప్రదాయం తెలియజేయలేని తల్లిదండ్రులకు, మన సంప్రదాయం తెలుసు కుందామనే పిల్లలకు, పెద్దలకు ఈ చిన్న పుస్తకం ఒక ముఖద్వారం.

- ధనిష్ఠ

# భారతీయ సంప్రదాయం

**భా**రతీయులగువారు ఈ క్రింది సూత్రములను పాటించి, కుటుంబములో సత్సాంప్రదాయమును స్థిరపరచుకొనవలయును.

1. ప్రాతఃకాలముననే నిద్రలేచుట.
2. సూర్యోదయమునకు ముందుగ స్నానాదికములను పూర్తిగావించుట.
3. ప్రతిదినము ఉదయము స్నానానంతరము ఉతికిన వస్త్రములు ధరించుట. అంతకుముందు ధరించిన వస్త్రములు ధరింపకుండుట.

4. తప్పనిసరిగా భస్మధారణము, చందన కుంకుమ ధారణము పురుషులు కూడ నిర్వర్తించుట.

5. సూర్యోదయ సమయమునకు దైవ ప్రార్థనకు ఉపక్రమించుట.

6. ఓంకారమును పలుమార్లు ఉచ్చరించి అటుపై దైవప్రార్థన కుపక్రమించుట.

7. దైవారాధనమున గాయత్రి జపము - గానము తప్పనిసరిగ జరుపుట.

8. దినమునకు రెండు శ్లోకములు చొప్పున 'భగవద్గీత' యందలి శ్లోకములను పఠించి, అర్థము నవగాహన చేసుకొనుట.

9. గృహమున రామాయణము, మహా భారతము, భాగవతము గ్రంథములు తప్పనిసరిగ ఉండవలెను.

10. రాత్రి నిద్రించు సమయమున పై గ్రంథములను పఠించి దైవస్ఫూర్తితో నిద్ర కుపక్రమించుట.

11. సంవత్సరమునకు ఒకమారైనను భరతభూమి యందలి ఒక పుణ్య క్షేత్రమును దర్శించి తీర్థ స్నానము, దైవ దర్శనము గావించుట.

12. జీవితమున భరతభూమి యందలి సమస్త పుణ్య క్షేత్రములను దర్శించుటకై సంకల్పము కలిగియుండుట.

13. పుణ్యనదీ స్నానముల నాచరించుట.
14. సద్గురువులను, పుణ్యపురుషులను, సాధువులను కోరి దర్శించి, వారి ఆశీర్వచనములు బడయుట.
15. దైవ కర్మలను, పితృ కర్మలను శ్రద్ధతో నిర్వహించుట.
16. మన సత్కర్మాచరణము, ధర్మానుష్ఠాన బుద్ధి, ముందు మూడు తరముల వారిని, తరువాతి మూడు తరముల వారిని ఉద్ధరించగలవని ఎరిగి, బాధ్యతతో జీవితమును గడుపుట.
17. తాత్కాలికమగు ఆకర్షణలకన్న, శాశ్వత

మైన ధర్మమునందు మనసుకు రుచి కలిగించుట.

18. వృక్షజాతికి, జంతుజాతికి, పక్షిజాతికి, మానవ జాతికి ఇతోధికముగ సేవ గావించుట.

19. వారమున కొకమారు కనీసమొక పేదవానికి భోజన సదుపాయము కలిగించుట.

20. సంవత్సరమున కొకమారు పేదలకు వస్త్రదానము గావించుట.

21. అన్నదానము వలన పితృదేవతలు, వస్త్రదానము వలన దేవతలు సంత

సించెదరని తెలిసి శ్రద్ధాభక్తులతో నిర్వహించుట.

22. పర్వదినముల ప్రభావ మెరిగి నిర్వర్తింపవలసిన దివ్య కర్మలను, ధ్యానమును నిర్వర్తించుకొనుటకు తగు సమయమును కేటాయించు కొనుట.

23. భారతీయ సంప్రదాయమున పండుగ లన్నియు పర్వదినములే. ఆ దినము లలో నిర్వర్తింపవలసిన పూజ, ధ్యానముల నెరిగి, శ్రద్ధా భక్తులతో నిర్వర్తించుకొనుట.

24. అమావాస్య, పౌర్ణమి, ఏకాదశి తిథు

లను గుర్తెరిగి ఆ దినములలో తన వ్యక్తిగత ఉద్ధారణమునకు వలసిన దీక్షాయుత కార్యములను నిర్వర్తించు కొనుట.

25. ప్రతి నిత్యము స్నానము చేసిన వెనుక తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము పంచాంగమున తప్పని సరిగ చూచుకొనుట, కాల పురుషుని అనుగ్రహము తద్వారా యితోధిక ముగ బడయుట.

26. అమావాస్య ధ్యానములను మన యందలి కామ ప్రవృత్తిని నియ మింపజేయుటకై వినియోగించుట.

27. పౌర్ణమి ధ్యానములను మనయందు సూక్ష్మ శరీర నిర్మాణమునకై వినియోగించుట.

28. అమావాస్య, పౌర్ణమి తిథులను శ్రద్ధతో సద్వినియోగము చేయువారికి పురోభివృద్ధి కాలక్రమమున తప్పనిసరిగ యేర్పడగలదని తెలిసి నియమముతో నిర్వర్తించుకొనుట.

29. సాయంకాలములందు త్వరితగతిని సాంఘిక కార్యక్రమములను, వృత్తి ఉద్యోగ వ్యాపారములను పూర్తి గావించుకొని తప్పనిసరిగా స్నానము గావించి ఉతికిన బట్టలు ధరించుట.

30. కుటుంబముతో కనీసము ఒక గంట సమయము ఉల్లాసముగ గడుపుట (పిల్లల విషయమున యిది అవసరము). అట్లే ఉదయము జీవిత భాగస్వామితో ఒక అరగంటసేపు సంభాషణ చేయుట.

31. నిద్ర కుపక్రమించు ముందు దైవ గాథలను, భక్తుల చరిత్రలను కనీసము ఒక అరగంటసేపు శ్రద్ధతో చదువుకొనుట. అవగాహన అయిన విషయము వ్రాసుకొనుట.

32. రాత్రి తొమ్మిది గంటలలోపు భోజనా దికములను క్లుప్తముగా గావించు

కొని, కనీసము రెండు గంటలసేపు మేల్కొనియుండుట (గ్రంథపఠనము భోజనానంతరము 30 నిమిషముల విరామము తరువాత గావించుట మంచిది.).

33. వినోదము కొరకు ప్రతి నిత్యము 30 ని॥ల పాటు అయినను సంగీతము వినుటగాని, టెలివిజన్ చూచుటగాని చేయవలెను. (వారమునకు ఒక మారు సినిమా చూచినచో తప్పు లేదు.)

34. నిద్ర కుపక్రమించినపుడు ప్రశాంత వాతావరణము కల్పించుకొని, దైవ

మును స్మరించుచు, నిద్ర వచ్చి నపుడు నిద్రలోనికేగుట.

35. ఏ భావములతో నిద్రింతుమో, ఆ భావములతోనే మేల్కొందుము. ఏ భావములతో మరణింతుమో ఆ భావములతోనే మరల జన్మ నెత్తుదుము.

పై కారణముగ నిద్ర కుపక్రమించు నపుడు, నిద్ర మేల్కొనునపుడు దైవ స్మరణ అభ్యాసము కావించవలెను.

36. వారము నందలి ఏడు దినములు ఆ యా దినముల గ్రహాధిపతులను స్మరించుట.

37. గ్రహ భావములను క్లుప్తముగ తెలుసుకొనుట, ఆ యా దినములలో ఆ గ్రహ భావము మనసున నిడుకొని గమనించుట.

38. పాడ్యమి నుండి పౌర్ణమి వరకు, పౌర్ణమి నుండి అమావాస్య వరకు గల తిథులను గమనించి యుండుట.

39. తిథుల ప్రభావమును స్థూలముగ నెరుగుట.

40. పౌర్ణమి, అమావాస్య, అష్టమి తిథులలో మనకుగ సంకల్పించి కార్యములను ఏర్పరచుకొనకుండట. కర్తవ్యములను మాత్రము నిర్వహించుట.

41. తిథులకు, మన్వంతరములకు, మనువులకు గల సామ్య మెరుగుట.

42. ఉత్తరాయణ, దక్షిణాయనముల అవగాహన కలిగియుండుట.

43. సంవత్సరమున ఏర్పడు పండ్రెండు పూర్ణిమలు, పండ్రెండు అమావాస్య లను సద్వినియోగము గావించు కొనుట (ఆత్మ పరముగ).

44. ఇరువది నాలుగు 'అష్టమి' తిథులను మౌనాభ్యాసమునకై వినియోగించుట.

45. మార్చి 21, జూన్ 21, సెప్టెంబరు 22, డిసెంబరు 22 తేదీలను

సంవత్సర మందలి చతుర్భుజము లుగ నెరుగుట.

46. మార్చి 21న వెలుగు మన సహస్రార మున నున్నట్లు, జూన్ 21న హృదయము చేరినట్లు, సెప్టెంబరు 22న ఉదరము చేరినట్లు, డిసెంబరు 22న మూలాధారము చేరినట్లు భావించి తెలుసుకొనుట.

47. పై తెలిపిన పర్వదినము లన్నియు దివ్యోపదేశమునకు అనుకూల దినములుగ నెరుగుట.

48. శ్రావణ, భాద్రపదములు వర్ష ఋతువు, ఈ ఋతువులో దేహ

ధాతువుల నిర్మాణము జరుగును. అందువలన భారతీయ సంప్రదాయ మున ఈ ఋతుకాలమున మితముగ భోజనము చేయుటను ఋషులు సూచించిరి.

49. ఆహార పదార్థము దేహధాతువుల నిర్మాణమునకు మూలము కనుక తేలికయగు ఆహారము తిన్నచో సంవత్సరకాలము దేహము తేలిక చెంది దేహికి ఉపయోగ పడగలదు.

50. నలుబదితొమ్మిది సంవత్సరములు పైబడినవారు ఏకభుక్తము చేయుట మంచిది. లేనిచో రాత్రిపూట క్లుప్త

ముగ భోజనము చేయుట మంచిది. అంతకన్న చిన్నవారు మితముగను, సులభముగ జీర్ణమగు ఆహారమును రాత్రి సమయములో స్వీకరించుట మంచిది.

51. నదీ స్నానములు ఈ ఋతువులో చేయతగదు (పుష్కరములు జరుగు చున్నచో తప్పక చేయవలెను).

52. ఈ ఋతువు నందు త్రాగునీటికి సంబంధించి తగు జాగ్రత్త తీసుకొన వలెను. నీటి విషయమున అజాగ్రత్త వలననే ఈ ఋతువునందు రకరకము లైన తరుణ వ్యాధులు సోకగలవు.

53. ఈ ఋతువున దేహపోషణ విషయ
మున తగుమాత్రము శ్రద్ధ వహించి
నచో తరువాతి ఋతువగు శరదృతు
వులోదేహములు పుష్టిని పొందగలవు.

54. సామాన్యముగ ఈ ఋతువునందు
తీర్థయాత్రలు చేయుటను పెద్ద
లంతగ ప్రోత్సహించరు.

55. స్త్రీలు తప్పక పాదములకు పసుపు
రాసుకొని ఇంటి పనులయందు
తిరుగుట మంచిది. తడిలో తిరుగు
వారికిది ముఖ్యమగు సూచన.

56. ఆహారమున పసుపును, ఆవను తగు
మాత్రము వాడుట మంచిది.

57. భారతీయ సంప్రదాయమున ప్రధాన
ముగ దేవతారాధనము ఐదు రకము
లుగ నున్నవి. అవి 1.సూర్యో
పాసనము, 2. గణపతి ఉపాసనము,
3. విష్ణోపాసనము, 4. శివోపాసనము
మరియు 5. శక్త్యోపాసనము.

58. కుటుంబ సంప్రదాయము ననుస
రించి ఇందలి ఏ ఒక ఉపాసనలో
నైనను శ్రద్ధాభక్తులతో నిర్వర్తించు
కొనుట క్షేమకరము.

59. ఏ దేవతా ఉపాసనమును చేయు
చున్నను ఆ దేవతను అంతర్యామి
యొక్క ప్రతీకగ భావించవలెను.

అనగా సర్వాంతర్యామియే తా ముపా సించు దేవతా రూపముగను, నామముగను వున్నాడని భావించుట.

60. ఉపాస్యదైవము నామరూపముల కతీతమైన అంతర్యామి యని బుద్ధి యందు స్థిరపడినచో, దేవతా భేదములు, మత భేదములు మనస్సు నందు నిర్మూలించబడును.

61. ఇట్లంతర్యామి యందు నిలబడిన బుద్ధి సమస్త దేవతా ప్రతిమల యందును ఒకే దైవమును చూడగల సమన్వయమును పొందును. ఇది

మతాతీతమగు సత్యమును చేరుటకు ఒక ఉపాయము.

62. ఇట్టివారికే సత్యదర్శనమునకు వలసిన అర్హత లభించును.

63. పై కారణముగ భారతీయ సంప్రదాయమున పంచాయతనము లేర్పడినవని తెలియవలెను.

# అక్షరాభ్యాసము

**భా**రతీయ సంప్రదాయమున అక్షరాభ్యాసము ఒక ముఖ్యమగు సంస్కారము. భారతీయ సంస్కారము లన్నియు మానవుని దేహమును సంస్కరించుటకు, జీవునికి వృద్ధి కలిగించుటకు ఉద్దేశింపబడి యున్నవి. అక్షరాభ్యాస మనగా అక్షరము నభ్యసించుట. అక్షరమనగా నశింపనిదని, శాశ్వతమైనదని అర్థము. సృష్టి యందలి శాశ్వతత్త్వమును అభ్యసించుటయే 'అక్షరాభ్యాసము.'

తాత్కాలికములగు విషయములు, శాశ్వతమగు విషయములు, అట్లే తాత్కాలిక

విలువలు, శాశ్వత విలువలు తెలియుట అక్షరాభ్యాస మగును. తాను శాశ్వతుడనని తెలియుట, తనకున్న దేహాదులను ఉపకరణములని తెలియుట అక్షరాభ్యాసము.

నిజమునకు తాను లేడని తన రూపమున శివుడే యున్నాడని తెలియుట అక్షరాభ్యాసమునకు ఫలశ్రుతి. పై కారణము వలన "**ఓం నమః శివాయః**" అను మంత్రమును పఠింపచేయుట, లిఖింపచేయుట భారతీయ సంప్రదాయము. ఓంకారరూపుడై శివుడే యున్నాడని, తాను లేడని తెలియచేయు ఉత్తమమగు మంత్ర వాక్యముతో

అక్షరాభ్యాసము ప్రారంభము కావలెను కాని మరియొక మార్గమున అక్షరాభ్యాసము ఫలింపదు. అవగాహన లేని తల్లితండ్రులు A B C D లకై త్వరపడుదురు. సంస్కారవంతులు పై తెలుపబడిన పంచాక్షరీ మంత్రమును పిల్లలచే హృదయస్థము చేయింతురు. పిల్లలు సంస్కారవంతు లగుటకు ఇది ప్రధానమగు సూచన. ఇది మన సంప్రదాయము.

# ఉపనయనము

1. పిల్లలకు 7వ సంవత్సరమున కాని, 9వ సంవత్సరమున కాని, 11వ సంవత్సరమున కాని, సంస్కారమును బట్టి ఉపనయనము గావించుట భారతీయ సంప్రదాయము.

2. ఉపనయనము యొక్క ముఖ్య ఉద్దేశ్యము దేహమునకు, జీవునకు వలసిన సంస్కారములు దీక్షాయుత ముగ స్వీకరించి ఆచరించుట.

3. దేహమునకు సక్రమమైన శిక్షణ చిన్నతనము నుండి యివ్వకున్నచో

అటుపైన ఆ దేహము జీవయాత్రకు అవరోధమై నిలచును.

4. దేహము మృదువుగను, పటిష్ఠము గను, ఆరోగ్యవంతముగను ఉండు టకు వలసిన శిక్షణము ఉపనయ నము ద్వారా దీక్షగా స్వీకరింపబడును.
5. అదే విధముగ యింద్రియములకు గూడ శిక్షణ యిచ్చుటకు వలసిన దీక్ష ఉపనయనమున అందింపబడును.
6. మనస్సునకు కూడ వలసిన శిక్షణ క్రమ బద్ధముగ అందింపబడును.
7. పై ఆశయ సిద్ధికై
   a) బ్రాహ్మీముహూర్తమున నిదుర లేచుట.

b) ముప్పది నిమిషములపాటు శరీర వ్యాయామము, ఆసనములు, దూమెరుగుగ నూనె రాసుకొని నిర్వర్తించుట.

c) గోరువెచ్చని లేక చల్లని నీటితో స్నాన మాచరించుట.

d) సంధ్యా సమయమున ప్రణవ మును, గాయత్రిని ఉపాసించుట.

e) దినము మొత్తము మీద మూడు లీటర్ల నీరు త్రాగుట.

f) రెండు గ్లాసుల క్షీరమును రోజు మొత్తము మీద తీసుకొనుట.

g) కనీసము ఒక చెంచా తేనె, ఒక నిమ్మకాయ రసము సేవించుట.

h) ఉప్పు, పులుపు, తీపి, కారము, వగరు, చేదు, మితిమీరని ఆహారమును భుజించుట.

i) దినమునకు ఆరుగంటలు విద్యాభ్యాసమునకు కేటాయించుట.

j) ఒక గంట సేపు బహిరంగమున క్రీడించుట.

k) ఒక గంట సేపు సద్విషయములను పెద్దల వద్ద అభ్యసించుట.

8. పై క్రమశిక్షణను తల్లిదండ్రులు పిల్లలకు ఏడవ సంవత్సరము నందు

అభ్యసింప చేసినచో 21 సంవత్సరము లకు ప్రతి బాలుడు భారతీయ తత్త్వమును ఆకళింపు చేసుకొని తదనుగుణ్యముగ జీవితాంతము భారతీయుడై జీవించును.

## OTHER BOOKS THROUGH
# MASTER K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T), Hindi (HI) and Kannada (K) languages.*

**BOOKS :**

| | | |
|---|---|---|
| 1. | MITHILA –A New Age Syllabus | E/G/S |
| 2. | THE AQUARIAN MASTER | E/G/S |
| 3. | SOUND –The Key & its Application | E/G/S |
| 4. | ASHRAM LEAVES | E/G/S |
| 5. | SANKHYA –The Sacred Doctrine | E/G/S |
| 6. | VENUS –The Path to Immortality | E/G/S |
| 7. | THEOSOPHICAL MOVEMENT | E/G/S |
| 8. | SHIRDI SAI SAYINGS | E/G/S |
| 9. | SPIRITUALITY IN DAILY LIFE | S |
| 10. | THE MASTERS OF WISDOM | S |
| 11. | MEDITATION & GAYATRI | S |
| 12. | WISDOM TEACHINGS OF VIDURA | E/G/S |
| 13. | ON HEALING | E/G/S |
| 14. | SPIRITUAL FUSION OF EAST & WEST | E |
| 15. | SRI SASTRY GARU | E/G/S/F/T |

| | | |
|---|---|---|
| 16. | THE AQUARIAN CROSS | E/G/S |
| 17. | HERCULES –The Man & the Symbol | E/G/S |
| 18. | MANTRAMS –Their Significance & Practice | E/G/S |
| 19. | SRI DATTATREYA | E/G/S/T/HI |
| 20. | SATURN –The Path to Systematised Growth | E/S |
| 21. | JUPITER –The Path of Expansion | E/S |
| 22. | MASTER E.K. –The New Age Teacher | E/G/S |
| 23. | AMANASAKUDU | T/K |
| 24. | VRUTRASURA RAHASYAM | T |
| 25. | THE DOCTRINE OF ETHICS | E |
| 26. | DHANAKAMUNI KATHA | T |
| 27. | ANTARDARSANA DHYANAMULU | T |
| 28. | THE SPLENDOR OF SEVEN HILLS | E/T/Hi |
| 29. | DOCTRINE OF ETERNAL PRESENCE | E |
| 30. | ASANGUDU | T |
| 31. | SARASWATHI - THE WORD | E |
| 32. | MANA MASTARU GARU | T |
| 33. | GEETOPANISHAD (Sankhya Yogamu) | T |
| 34. | GEETOPANISHAD (Karma Yogamu) | T |
| 35. | ‘OM’KARAM | T |
| 36. | JYOTIRLINGA YATRA | T |
| 37. | SRI LALITHA | T |

| | | |
|---|---|---|
| 38. | KATHA DEEPIKA | T |
| 39. | MASTER C.V.V. (Birthday Message) | T |
| 40. | MAITREYA MAHARSHI BODHALU | T |
| 41. | MARUVU MAHARSHI BODHALU | T |
| 42. | DEVAPI MAHARSHI BODHALU | T |
| 43. | HIMALAYA GURU PARAMPARA | T |
| 44. | OCCULT MEDITATIONS | E |
| 45. | RUDRA | E |

## BOOKLETS :

| | | |
|---|---|---|
| 1. | LORD MAITREYA -The World Teacher | E/G/S/F |
| 2. | THE WHITE LOTUS | E/G/S |
| 3. | WISDOM BUDS | E/G/S |
| 4. | SPIRITUALISM, BUSINESS & MANAGEMENT | E/G/S |
| 5. | THE PATH OF SYNTHESIS | E |
| 6. | THE ETHERIC BODY | E/G/S |
| 7. | MARIA MAGDALENA | E/G/S |
| 8. | TIME, THE KEY | E/G/S |
| 9. | LISTENING TO THE INVISIBLE MASTER | E/G/S/F/H |
| 10. | GOOD FRIDAY | E/G/S/F/H |
| 11. | BHRIKTA RAHITA TARAKA RAJAYOGAMU | T/K |
| 12. | MARRIAGE - A SACRAMENT | E |
| 13. | MASTER C.V.V. YOGAMU-KARMARAHITYAMU | T |

14. POOJA VIDHANA PRASASTYAMU T
15. GAYATRI MANTRA PRASASTYAMU T

## ధనిష్ఠ ఇతర ప్రచురణలు :

1. శ్రీ వినాయక వ్రతకల్పము
2. శ్రీ శరన్నవరాత్ర పూజావిధానము
3. శ్రీ హనుమాన్ చాలీసా
4. శ్రీ సూర్య పూజావిధానము
5. శ్రీ శివ హృదయము
6. శ్రీ మహాలక్ష్మి పూజావిధానము
7. శ్రీ వేంకటేశ్వర పూజావిధానము
8. శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము
9. పురాణపురుషుని పూజా విధానము